
అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....

# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 255 ఎడిటర్: కె.యువరాజ్ గురువారం 25-6-2026 పేజీలు: 4 వెల: రూ.3/-

వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్ధిక
శుభాకాంక్షలు

## 'సర్'ను నిర్లక్ష్యం చేస్తే సీటు గల్లంతే

**- పది రోజులు సమయమిస్తా.. అయినా మారకుంటే ఆ స్థానంలో కొత్త ఇన్‌చార్జ్‌ని వేస్తాం - వచ్చే ఎన్నికల్లో టికెట్ ఇచ్చేది లేదు - పార్టీ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ క్లాస్**



**హైదరాబాద్, జూన్ 24 (వన్‌నేషన్):** రాష్ట్రంలో ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్–సర్) ప్రక్రియ పట్ల అవగాహన సదస్సుల నిర్వహణ, దీనికి సంబంధించి పార్టీ ఆదేశాల అమల్లో నిర్లక్ష్యంగా ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లకు సీఎం రేవంత్ రెడ్డి గట్టి క్లాస్ తీసుకున్నారు. పది రోజులు సమయమిచ్చి చూస్తానని, అయినా మార్పు రాకపోతే ఆయా నియోజకవర్గాలకు కొత్త ఇన్‌చార్జ్‌లను నియమిస్తా మన్నారు. నిర్లక్ష్యంగా ఉన్నందుకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ కూడా ఇచ్చే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. పని చేయకుండా పార్టీకి నష్టం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోబోమని.. ఏ స్థాయిలో ఉన్నవారైనా పార్టీ ఆదేశాలను పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. గురువారం నుంచి సర్ ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం ఉదయం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో సీఎం జూమ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్‌లు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు సర్ ప్రక్రియ చాలా సీరియస్ అంశమని, దీని పట్ల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. అయితే కొందరు ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, పార్టీ నాయకులు ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. ముఖ్యంగా సర్‌పై అవగాహన సదస్సుల నిర్వహణ విషయంలో ప్రతిపక్ష పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్‌ల కంటే కూడా వెనుకబడ్డామని చెప్పారు. ఓట్లు తీసేసే బీజేపీ.. అవగాహన సదస్సుల విషయంలో ఉరుకులు పెడుతుంటే, అధికారంలో ఉన్న కాంగ్రెస్ వెనుకపడట మేంటని పార్టీ నేతలను నిలదీశారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలు ఎక్కడెక్కడ అవగాహన సదస్సులు చురుకుగా నిర్వహిస్తున్నాయో.. కాంగ్రెస్ నాయకులు ఏయే నియోజకవర్గాల్లో వెనుకపడ్డారో.. చదవి వినిపించారు.

## ఘోరాలు చేసి గుళ్ల చుట్టూ తిరుగుతున్నారు

**- జగన్ పై చంద్రబాబు ఆగ్రహం**



**కర్నూలు, జూన్ 24 (వన్‌నేషన్):** "కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని అపవిత్రం చేశారు. ఆ ఘాతుకాలు బయట పడడంతో ప్రజలను మభ్యపెట్టేందుకు గొడ్డలి పార్టీ నాయకుడు దేవాలయాల చుట్టూ తిరుగుతున్నారు" అని సీఎం చంద్రబాబు ఎద్దేవా చేశారు. జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్టును ప్రారంభించిన అనంతరం ఆయన సభలో మాట్లాడారు. మిత్రుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లక్ష్యంగా గొడ్డలి పార్టీ దుష్ప్రచారం చేస్తూ, పని గట్టుకొని కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు. విజయవాడ సాయికృష్ణ అదృశ్యం ఘటనలో కులాలు ఆపాదిస్తూ విషం చిమ్ముతున్నారని, అన్నీ ఘటనలకు కులం రంగు పూసి రెచ్చగొడుతున్నారన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

### డీఎస్సీ పూర్తయిన ఏడాది తర్వాత యాగీ

"గొడ్డలి పార్టీ అధికారంలో ఉండగా ఒక్క డీఎస్సీ కూడా వేయలేదు. ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి మెగా డీఎస్సీతో 16,500 మంది నిరుద్యోగ యువతకు ఉపాధ్యాయ ఉద్యోగాలిచ్చాం. ఉద్యోగం వచ్చిన యువత సంతోషంతో ఉంటే, ఏడాది తరువాత పేపర్ లీక్ అయిందని ఒకసారి, పోస్టులు ఇవ్వలేదని మరోసారి దుష్ప్రచారం, కుట్రలకు గొడ్డలి పార్టీ తెర తీసింది. టీచర్ పోస్టుల భర్తీపై మంత్రి లోకేశ్ సవాల్ విసిరితే తోక ముడిచారు. హామీ ఇవ్వకపోయినా 10,800 మంది ఉద్యోగులకు సీపీఎస్ నుంచి పాత పెన్షన్ స్కీంకు తీసుకొచ్చాం. సీమకు సాగునీటి ప్రాజెక్టులు తెచ్చిందీ, ఫ్యాక్షన్‌ను అంతం చేసిందీ టీడీపీ. మరి సీమ ప్రజలకు గొడ్డలి పార్టీ చేసిందేమిటి? రాయలసీమ లిఫ్ట్‌కు వారి పాలనలోనే ఎన్జీటీ స్టే ఇస్తే.. ఆ స్టే వెకేట్ చేయించలేని వ్యక్తులు సీమ లిఫ్టు గురించి మాట్లాడుతున్నారు. ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేనివాళ్లు సీమ గురించి మాట్లాడుతున్నారు. తుంగభద్ర గేట్ కొట్టుకుపోతే కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేశాం. నేడు కర్ణాటక, తెలంగాణ ముఖ్యమంత్రులతో కలసి తుంగభద్ర గేట్లను ప్రారంభిస్తున్నాం.

## ఢిల్లీలో తెలంగాణ కళా వైభవం

**- ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సహస్ర మహోత్సవ సామ్రాట్ శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి - తెలంగాణ ఉద్యోగుల సంఘ గౌరవ అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది - ఎ పద్మాచార్యులు**



**హైదరాబాద్, జూన్ 24 (వన్‌నేషన్):** ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, నిత్య విశ్వశాంతి కాంక్షికులు, తెలంగాణ సాంస్కృతిక దూత, ప్రపంచ సమైక్యత వాది, విశ్వ కళావిరాట్ డా. వంగాల శాంతి కృష్ణ ఆచార్య గారి సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ, జిఎడి, తెలంగాణ భవన్ న్యూఢిల్లీ తెలంగాణ ప్రభుత్వం వారి సౌజన్యంతో, కవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ – యుఎస్ఏ మరియు"తాకా" తెలుగు అలయన్సెస్ ఆఫ్ కెనడా వారి సహకారంతో జూన్ 27 & 28, 2026న డా. బిఆర్ అంబేద్కర్ ఆడిటోరియం, తెలంగాణ / ఏపీ భవన్, న్యూఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పుష్కర దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్వ కళా దర్శనం పేర అంబరాన్ని తాకే సంబరాల మధ్య శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి అత్యంత వైభవోభితంగా 1122వ అంతర్జాతీయ సాంస్కృతిక సంబర మహోత్సవాలు నిర్వహించనున్నారని ఉత్సవాల నిర్వహణ కమిటీ కన్వీనర్, తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘ గౌరవ అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది ఎ. పద్మాచారి మంగళవారం హైదరాబాదులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. నాలుగు దశాబ్దాలుగా (41 సంవత్సరాలుగా) విశ్వవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి నిర్వహిస్తున్న ఈ మహోత్సవాలలో రాష్ట్ర, కేంద్ర మంత్రులు, దేశ విదేశాలకు చెందిన అతిరథ మహారధులు, సాంస్కృతిక కళాకారులు, సాహితీవేత్తలు, సామాజిక సేవకులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధులతో తెలంగాణ సంస్కృతిని, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిష్టాత్మకంగా చాటనున్నారని అన్నారు. సాంస్కృతిక కళాభిమానులు, కళాకారులు, మీడియా ప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మనఃపూర్వక ఆహ్వానం పలికారు, మరిన్ని వివరాలకు o91 98492 62619, o91 93909 96446 నెంబర్లను సంప్రదించాలని మహోత్సవాల ముఖ్య ప్రతినిధి, ఎ. పద్మాచారి తెలిపారు.




**- రాష్ట్రంలో నేటి నుంచి ఇంటింటి సర్వేకు వెళ్లనున్న బీఎల్‌వోలు - అక్టోబరు 1 నాటికి తుది ఓటరు జాబితా**

**హైదరాబాద్, జూన్ 24 (వన్‌నేషన్):** సమగ్ర ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా.. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని తెలంగాణలో గురువారం(జూన్ 25) నుంచి ప్రారంభించనుంది. ఈ ప్రక్రియలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్‌ల పరిధిలో బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్‌వోలు) గురువారం నుంచి ఇంటింటి సర్వేకు వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయనున్నారు. ఈసీఐ ఇప్పటికే నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా సర్ ప్రక్రియను చేపట్టేందుకు దాదాపు 90 వేల మంది ప్రత్యక్షంగా పనిచేయనున్నారు. వారిలో ఇంటింటి సర్వే చేపట్టనున్న బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు) 35,985 మంది, క్షేత్రస్థాయిలో బీఎల్‌వో సూపర్ వైజర్లు 3,596 మంది కాగా.. రాజకీయ పార్టీల తరఫున ప్రతినిధులుగా ఉండే బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు) 49,018 మంది. వచ్చే నెల 24వ తేదీ నాటికి ఎన్యూమరేషన్ ఫారాల్లో వివరాల నమోదును పూర్తిచేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా బీఎల్‌వోలు ప్రతి ఇంటికీ కనీసం మూడుసార్లు వెళ్లి వివరాల నమోదుకు సహాయం చేసి, పూర్తిచేసిన ఫారాలను సేకరిస్తారు. ఓటర్లు ఎన్యూమరేషన్ పత్రాలను ఆన్‌లైన్ ద్వారా కూడా సమర్పించేందుకు ఈసీఐ అవకాశం కల్పించింది. ఇది ఓట్ల తొలగింపు ప్రక్రియ కాదని, ఓట్ల స్వచ్ఛతను పెంపొందించే ప్రక్షాళన అని ఎన్నికల సంఘం చెబుతోంది.

వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని



అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# మాటలు కలసిన శుభవేళ

### వీరశైవ లింగాయత్ జంగమ మహేశ్వరుల వివాహ పరిచయ వేదికకు విశేష స్పందన



**మలక్పేట్, జూన్ 24 (వన్‌నేషన్):** మలక్పేట్ లోని విశ్వలింగాయత్ మ్యారేజ్ బ్యూరో చైర్మన్ పసారం శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఆదివారం నాడు వీరశైవ లింగాయత్, జంగమ మహేశ్వరుల జాతీయ స్థాయి వధూవరుల వివాహ పరిచయ వేదిక మలక్పేట్ శుభకరి ఫంక్షన్ హాల్ లో ఎంతో ఘనంగా నిర్వహించారు. పూజ్య శ్రీ స్వాములు శ్రీ విశ్వనాథం స్వామి,జగదీష్ స్వామి గారి చే పూజ కార్యక్రమం నిర్వహించి వేదికకు హాజరైన వారికీ ఆశీర్వాదాలు ఇవ్వగా వివాహ పరిచయ వేదిక ఎంతో ఆహ్లాదభరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వివాహం కావలిసిన వధూ వరులు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర నుండి వదు వరులు. వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇమ్మడి శిరీష చక్కని వ్యాఖ్యానం చేశారు. వికారాబాద్ పోలె విశ్వనాథం గారు వివాహ వ్యవస్థ గురించి చక్కగా వివరించారు. ఈ పరిచయ వేదికకు ముఖ్య అతిథులుగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ సురేష్ కుమార్ షెట్కార్ గారు. మరియు నల్లగొండ సమాజం పెద్దలు డి వి ఏం శాంత కుమార్ గారు, వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమన్వయ సమితి పెద్దలు సంకటాల సోమేశ్వర్ గారు ,జీలుగు అడివప్ప గారు, వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షులు దినేష్ పటేల్ గారు ,శెట్టి శివ గారు,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మిర్యాణం అనిల్ గారు,ప్రవీణ్ గారు,

సంగారెడ్డి జిల్లా సమాజ పెద్దలు ప్రసాది మధు శేఖర్ గారు,పటోళ్ల చంద్రశేఖర్ గారు,రిటైర్డ్ తహసీల్దార్ శివ ప్రసాద్ గారు,అనిమిశెట్టి జయప్రకాశ్ గారు,శివ రాజ్ పటేల్ గారు,అశోక్ పటేల్ గారు,అమరనాథ్ గారు,

మహిళా సంఘం నాయకులు గోరెగట్టు శారద గారు,కంది వీరేశం , కంది మల్లికార్జున్ గారు, నాగోల్ వాలి బస్వరాజ్ గారు,బండపల్లి శివ శరణప్ప గారు, కడ్తాల్ మిర్యాణం మల్లప్ప గారు,

మీర్పేట్ సమాజం పెద్దలు రిటైర్డ్ కమీషనర్ రెడ్డిపల్లి జ్ఞానేశ్వర్ గారు ,శరణ్ బసప్ప గారు, నారాయణ గూడ ఉమా మహేష్ గారు, కర్నూల్ సతీష్ గారు, కర్నూల్ జాజి రాజు గారు, మలక్ పేట్ సమాజం అధ్యక్షులు దగ్గు జగదీష్ గారు, శెట్టి విజయకుమార్ గారు, సుగురు రమేష్ గారు ప్రగతి సామాజ్ చింది బద్రీనాథ్ గారు,జగదీష్ గారు, ఫెడరేషన్ పెద్దలు సింగిరి కేరీ సతీష్ గారు,రాజ్ కుమార్ గారు , కాట అశోక్ గారు, మహబూబ్ నగర్ ముక్త రాజా శేఖర్ గారు, కోర్ శివానందం గారు, జంపరాతి రాజేశ్వర్ గారు, బెత్తాల శ్రీనివాస్ గారు, శ్రీకాంత్ మామ గారు,శంకర్ గారు, జగద్గిరిగుట్ట రాంశెట్టి గారు, అస్కుల నవీన్ గారు , ప్రకాష్ గారు , నాగోల్ శంకర్ గారు, జములాపూర్ ఉమేష్ గారు, మరియు వివిధ ప్రాంతాల నుండి సమాజ పెద్దలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పరిచయ వేదికకు విశేష స్పందన లభించిందన్నారు. ఇలాంటి ఒక వివాహ పరిచయ వేదికను ఏర్పాటు చేసి ఎంతోమంది వధూవరులను జంటగా కలుపుతున్న ఈ మ్యారేజ్ బ్యూరో చైర్మన్ శ్రీనివాస్ ని అభినందించారు.

ఈ మ్యారేజ్ బ్యూరో ఇలాగే మరిన్ని జంటలను కలపాలని ఆకాంక్షించారు. అనంతరం పసారం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈరోజు జరిగిన వివాహ పరిచయ వేదికలో వివాహం కావలసిన వధూవరులు తమ తల్లిదండ్రులతో పాల్గొన్నారని, అక్కడ వారి వారి అభిప్రాయాలు తెలియజేశారని అన్నారు. అందులో చాల సంబంధాలు అక్కడే మాట ముచ్చట అయ్యిందని తప్పకుండా అవి



కుదురుతాయి అని ఈ వివాహ పరిచయ వేదిక లో పాల్గొన్న వదువరులకు తగిన సంబంధాలతో పెళ్లిళు జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన ప్రతి ఒక్కరికి విశ్వలింగాయత్ మ్యారేజ్ బ్యూరో, విశ్వలింగాయత్ ట్రస్ట్ తరుపున పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ /జూన్ 24/వన్ నేషన్ :** చర్లపల్లి డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనే జీ సమస్యలకు శాశ్వత పరి ష్కారం చూపాలని, పెండింగ్ లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ ఈడీ (జుణ) పంజాకాని కలిసి వినతిపత్రం అందజేశారు.

### ప్రజల ఇబ్బందులను వివరించిన ఎమ్మెల్యే

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చర్లపల్లిలోని పలు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఈడీ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీల్లో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల ను వివరిస్తూ, నిలిచిపోయిన పనులను వెంటనే పునఃప్రారం భించాలని కోరారు. అంతే కా కుండా, జనాభాకు అను గుణంగా అవసరమైన ప్రాంతాల్లో నూతన డ్రైనేజీ లైన్ల ఏర్పాటుకు మరియు మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాల ని విజ్ఞప్తి చేశారు.

### సానుకూలంగా స్పందించిన అధికారులు...

ప్రజలకు మెరుగైన పారిశుధ్య సౌకర్యాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్య మని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం కృషి చేస్తా నని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై స్పందించిన వాటర్ వర్క్స్ అధికారులు, చర్లపల్లి డివిజన్‌లో డ్రైనేజీ సమస్యల నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, పెండింగ్ పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ కనెక్షన్ పైప్‌లైన్ పనులను వేగంగా పూర్తి చేయాలి



**సంగారెడ్డి, జూన్ 24 (వన్‌నేషన్):** సంగారెడ్డి పట్టణంలోని మంజీరా సంప్ హౌస్‌లో నీటి శుద్ధి చేసే ట్యాంకుల శుభ్రపరిచే పనులను సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పాత బస్టాండ్ మరియు కొత్త బస్టాండ్ చౌరస్తా ప్రాంతాలను అనుసంధానం చేసే ఇంటర్ కనెక్షన్ పైప్‌లైన్ పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. అదేవిధంగా, మిషన్ భగీరథ నీటి సరఫరా తాత్కాలికంగా నిలిచిపోయిన సందర్భంలో కూడా పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా జగ్గారెడ్డి గారు నిర్మించిన పాత సంప్ నుంచి నీటి సరఫరా అందించే విధంగా ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిపారు. పట్టణ ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించేందుకు మున్సిపల్ యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటోందని వారు పేర్కొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం...



**ఎమ్మిగనూరు, జూన్ 24 (వన్‌నేషన్):** ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే డా.బివి. జయనాగేశ్వర రెడ్డి మున్సిపల్ కమిషనర్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు,మూడు మండలాల ఎంఈఓలు, ఎంపీడీఓలు, ఈఓఆర్డీలు, ఎమ్మార్వో,అలాగే ఎల్ఎల్‌సీ ఈఈ,డీఈ,జేఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలో జరుగుతున్న మున్సిపల్ పరిపాలనా కార్యక్రమాలు,పారిశుద్ధ్యం,తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, ట్రాఫిక్ నియంత్రణ,వన్‌వే విధానం అమలు,సీసీ కెమెరాలు,ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు వంటి అంశాలపై సమీక్షించారు.ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.విద్యాశాఖ అధికారులతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, కొత్త భవనాల నిర్మాణం, మరుగుదొడ్లు,తాగునీరు,ఫర్నిచర్ మరియు విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలపై చర్చించి,పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.పంచాయతీరాజ్ శాఖ అధికారులతో గ్రామాల్లో ఘన వ్యర్థాల నిర్వహణ,కొత్త డ్రైనేజీలు, సీసీ రోడ్లు, అంతర్గత రహదారులు మరియు ఇతర అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించి, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.అలాగే ఎల్ఎల్‌సీ అధికారులు,సాగునీటి శాఖ అధికారులతో కలిసి చెరువుల పునరుద్ధరణ,కాలువల నిర్వహణ, నీటి సంరక్షణ,భూగర్భ జలాల పెంపు,మైనర్ మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు.రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు నేరుగా చేరేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి,నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు,మూడు మండలాల ఎంఈఓలు,ఎంపీడీఓలు,ఈఓఆర్డీలు,ఎమ్మార్వో,ఎల్ఎల్‌సీ ఈఈ,డీఈ,జేఈలు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎం.ఎల్.ఆర్,అక్షయ కాలనీ లో తీవ్ర నీటి ఎద్దడి

### పరిష్కారం కోసం వాటర్ బోర్డుకు వినతి



**చెంగిచెర్ల, జూన్ 24 (వన్‌నేషన్):** మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా, మేడిపల్లి మండలంలోని చెంగిచెర్ల పరిధిలో ఉన్న ఎం.ఎల్.ఆర్-అక్షయ కాలనీ వాసులు గత కొంతకాలంగా తీవ్రమైన తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. కాలనీలో నెలకొన్న నీటి సమస్యపై చర్య లు తీసుకోవాలని కోరుతూ 'వినాయక హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్' బాధ్యులు సోమవారం స్థానిక వాటర్ బోర్డు కార్యాలయంలో అధి కారులకు వినతిపత్రం సమ ర్పించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధు లు మాట్లాడుతూ, కాలనీలో తాగునీటి సరఫరా పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటింటికి సకాలంలో నీరు అందకపోగా, అనేక రోజులు సరఫరా పూర్తిగా నిలిచిపోవ డంతో స్థానికులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని వివ రించారు. ముఖ్యంగా వృద్ధు లు, మహిళలు మరియు చిన్న పిల్లలు తాగునీటి కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి న దుస్థితి నెలకొందని వారు పేర్కొన్నారు.అంతేకాకుండా, నీరు సరఫరా అయ్యే రోజుల్లో కూడా తగిన మోతాదులో రాకపోవడంతో దైనందిన అవసరాలను తీర్చుకోవడం కూడా కష్టతరంగా మారిందని వారు ఆందోళన వ్యక్తం చేశా రు. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో కాలనీ వాసుల ఆరోగ్యానికి ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని వారు హెచ్చరించారు.

వెల్ఫేర్ అసోసియేషన్ చేసిన ఈ విజ్ఞప్తిపై స్పందించిన వాట ర్ బోర్డు అధికారులు, సమస్య తీవ్రతను పరిగణనలోకి తీసు కుంటామని హామీ ఇచ్చారు. అక్షయ కాలనీలో తలెత్తిన తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించి, నిరంతర నీటి సరఫరా అందేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకో వాలని కాలనీవాసులు కోరు తున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్య దర్శులు పి. శ్రీకాంత్, డి. యజ్ఞనాథ్, కోశాధికారి డి. సతీష్ కుమార్ మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# దూదేకుల సేవా సంఘం భవనం నందు సన్మాన కార్యక్రమం



**హైదరాబాద్, జూన్ 24 (వన్‌నేషన్):** రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగిన దూదేకుల సేవా సంఘం ఆధ్వర్యంలో పుట్లూరు రోడ్ టిటిడి కళ్యాణ మండపం వద్ద దూదేకుల సేవా సంఘం భవనం నందు సన్మాన కార్యక్రమం రాజ కులయప్ప మార్క్ యార్డ్ చెక్ పోస్ట్‌కి ఘనంగా జరిగినది. ప్రెసి డెంట్ దూదేకుల కొదే కంటి హుస్సేన్ పీరా, సెక్రెటరీ V హుస్సేన్ పీరా, ట్రెజరర్ గూడూరు మహబూబ్. ఈ కార్యక్ర మంలో గౌరవ అధ్యక్షులు గౌరవ సలహాదారులు ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు బంధుమిత్రులు అందరూ పాల్గొన్నారు.

# ఉప్పల్ కోర్టు కాంప్లెక్స్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు




**మేడిపల్లి /జూన్ 24 /వన్ నేషన్ :** అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని పురస్కరించుకుని, మేడిపల్లిలోని ఉప్పల్ కోర్టు ఆవరణలో ఆదివారం యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయ వాదులు, కోర్టు మరియు పోలీసు సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని యోగాస



నాలు, ప్రాణాయామం చేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిత్య జీవితం లో ఒత్తిడిని అధిగమించడా నికి యోగా ఉత్తమ మార్గమ ని పేర్కొన్నారు. యోగా కేవ లం శారీరక దృఢత్వానికే కాకుండా, మానసిక ప్రశాంత తను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దినచర్యలో భాగంగా చేసుకుని, ఆరోగ్యక రమైన జీవనశైలిని అలవర్చు కోవాలని పిలుపు నిచ్చారు. ఆహ్లాదకరమైన వాతావరణం లో జరిగిన ఈ యోగా కార్యక్ర మం ఎంతో స్ఫూర్తిదాయకం గా సాగింది. ఈ కార్యక్రమంలో ఒకటవ అదనపు జూనియర్ న్యాయమూర్తి ముకేష్, రెండవ అదనపు జూనియర్ న్యాయమూర్తి వీరన్న, కేంద్ర ప్రభుత్వ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ నర్సింగోజు నరేష్ కుమార్, సత్యనారాయ ణ, సుధాకర్, రాధాకృష్ణ, పవన్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, సంధ్యా కిరణ్, పురుషోత్తం తదితర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# బోడుప్పల్‌లో కాంగ్రెస్ బిఎల్ఎలకు SIR పై ప్రత్యేక శిక్షణ సదస్సు

## శిక్షణ శిబిరంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి



**మేడిపల్లి /జూన్ 24 /వన్ నేషన్ :** మల్కాజ్గిరి కార్పొరేషన్ బోడు ప్పల్ సర్కిల్‌లోని బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో SIR (Special Intensive Revision) ప్రక్రియపై కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్–మల్కాజ్గిరి డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరయ్యా రు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడు తూ, SIR ప్రక్రియ ప్రజాస్వా మ్య వ్యవస్థను బలోపేతం చేసే కీలక ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా ఎల్ఏఖ లు క్షేత్రస్థాయిలో అప్రమ త్తంగా పనిచేయాలని సూచిం చారు. ఓటరు జాబితాలో తప్పులు, లోపాలు లేకుండా చూసుకోవడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని, పార్టీ కార్యక్రమా లను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో దీూలు ముఖ్య భూమిక పోషించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బి–బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, సింగిరెడ్డి పద్మారెడ్డి, కొత్త చందర్ గౌడ్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, భూక్య సుమన్ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి.. మేడిపల్లిలో విషాదం



**మేడిపల్లి /జూన్ 24 /వన్ నేషన్ :** మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లో ఆదివారం జరిగిన విషాద ఘటనలో ఓ యువకుడు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. పోలీసులు తెలిపి న వివరాల ప్రకారం, పీర్జాది గూడకు చెందిన నాకరకాంతి వంశీ (25) గత ఏడాది కాలం గా ఆర్.ఆర్. వాటర్ ప్లాంట్ యజమాని రామ్‌శెట్టి వీరేశ్వర రావు అలియాస్ శ్రీనుకు చెందిన టాటా ఏస్ వాహనం లో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం సుమారు 1:30 గంటల సమయంలో సాయి ఐశ్వర్య కాలనీ రోడ్ నెం.23లోని శ్రీ బాలాజీ కిరాణా స్టోర్స్ వద్ద నీటి సరఫరా చేస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వాహనంలో ఉన్న మరో కార్మి కుడు ప్రవీణ్ మోటారును ఆపేందుకు కిందకు దిగిన సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రవాహానికి గురై కిందపడిపోయాడు. ఈ ఘటనను గమనించిన వంశీ అతడిని రక్షించేందుకు వాహనం నుంచి దిగేందుకు ప్రయత్నించాడు. అయితే వాహనం తలుపును తాక గానే అతడికి కూడా విద్యుత్ షాక్ తగిలి స్పృహ కోల్పోయా డు. అపస్మారక స్థితిలో ఉన్న వంశీని వెంటనే చికిత్స నిమి త్తం మేడిపల్లిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించా రు. ఈ ఘటనపై మృతుడి తండ్రి నాకరకాంతి సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరా లను సేకరిస్తున్నట్లు పోలీస్ లు తెలిపారు.

# మానసిక వికాస లోపాలున్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

## సైకాలజిస్ట్ డాక్టర్ ఇఖ్రా అలీ

**హైదరాబాద్, జూన్ 24 (వన్‌నేషన్):** చిన్నారుల్లో పెరుగుతున్న మానసిక, ప్రవర్తనా సమస్యలను తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నిపుణులను సంప్రదించాలని ప్రముఖ చైల్డ్ సైకాలజిస్ట్ డాక్టర్ ఇఖ్రా అలీ సూచించారు. హైదరాబాద్ మలక్‌పేట్‌లోని డాన్ హైస్కూల్‌లో తల్లిదండ్రుల కోసం బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇఖ్రా అలీ మాట్లాడుతూ, పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచడమే కాకుండా తల్లిదండ్రులు కూడా వాటి వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. పిల్లలతో ఎక్కువ సమయం గడుపుతూ, వారి భావోద్వేగాలను అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలని చెప్పారు. ప్రేమ, ఆప్యాయతలతో కూడిన స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించడం ద్వారా పిల్లల్లో ఉన్న భయం, సంకోచం, మానసిక ఒత్తిడిని తగ్గించవచ్చని






వివరించారు.

ఆటిజం అనేది మెదడు, నాడీ వ్యవస్థ వికాసాన్ని ప్రభావితం చేసే పరిస్థితి అని వివరించారు. ఆటిజంతో బాధపడే పిల్లలకు సామాజిక సంబంధాలు, సంభాషణ, ఇతరుల భావోద్వేగాలను అర్థం చేసుకోవడం, తమ భావాలను వ్యక్తపరచడంలో ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. దీనిని ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ (ఏఎస్‌డీ)గా పిలుస్తారని ఆమె పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో పిల్లల్లో మానసిక సమస్యలు వేగంగా పెరుగుతున్నాయని, అలాంటి పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం అత్యంత ముఖ్యమని చెప్పారు. పిల్లల ప్రవర్తనలో అసాధారణ మార్పులు గమనించిన వెంటనే తల్లిదండ్రులు మానసిక వైద్యులను సంప్రదించి సరైన చికిత్స అందించాలని సూచించారు. డాన్ హైస్కూల్ డైరెక్టర్ ఫజ్లుర్ రెహ్మాన్ ఖుర్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 4టీవీ న్యూస్ బ్రాడ్‌కాస్టర్ షజిఉల్లా ఫిరాసత్, ప్రముఖ కాలిగ్రాఫర్ ఘౌస్ అర్సలాన్, మహ్మద్ హిసాముద్దీన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# హోటల్ మేనేజ్‌మెంట్, క్యులినరీ ఆర్ట్స్‌తో 'గ్లోబల్ కెరీర్'

## - ప్రపంచవ్యాప్తంగా అపార అవకాశాలు - ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం



**హైదరాబాద్, జూన్ 24 (వన్‌నేషన్):** హోటల్ మేనేజ్‌మెంట్, క్యులినరీ ఆర్ట్స్‌తో గ్లోబల్ కెరీర్‌కు అపార అవకాశాలు ఉన్నాయని ముఖ్య అతిథి ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలు గరం తెలిపారు. హాస్పిటాలిటీ రంగంలో ఉన్న అవకాశాల పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, కెరీర్ కౌన్సిలర్లకు మరింత అవగాహన కల్పించేందుకు ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధ హోటల్ మేనేజ్ మెంట్, క్యులినరీ ఆర్ట్స్ కళాశాలలు, తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్, 'తెలంగాణ ఎడ్యుకేటర్స్ అసోసియేషన్ ఆఫ్ క్యులినరీ అండ్ హాస్పిటాలిటీ' ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల మారుతున్న అవసరాలు, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశ్వవిద్యా లయం తన హాస్పిటాలిటీ పాఠ్యప్రణాళికను నిరంతరం అప్‌గ్రేడ్ చేస్తుందని చెప్పారు. సాంకేతికత, ప్రాక్టికల్ ట్రైనింగ్, అంతర్జాతీయ ప్రమాణాల కలయిక ద్వారా ఆధునిక హాస్పిటాలిటీ సంస్థలకు అవసరమైన సామర్థ్యాలు, ఆత్మవిశ్వాసం, ఉద్యోగ అర్హతలను తమ గ్రాడ్యుయేట్లు పొందేలా చూస్తున్నామన్నారు. ప్రపంచంలో అధికంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రంగాలలో హాస్పిటాలిటీ రంగం ఒకటన్నారు. టూరిజం, హోటళ్లు, ఫుడ్ సర్వీస్, ఏవియేషన్, క్రూయిజ్ టూరిజం, హెల్త్‌కేర్ హాస్పిటాలిటీ, ఆర్గనైజ్డ్ రీటైల్ రంగాలు విస్తరిస్తుండటంతో శిక్షణ పొందిన మానవ వనరుల కొరత తీవ్రంగా ఉందని పరిశ్రమ నివేదికలు వెల్లడిస్తున్నాయన్నారు. భారతదేశంలో పెరుగుతున్న ఆర్థిక వ్యవస్థ, దేశీయ పర్యాటకం, అంతర్జాతీయ ప్రయాణాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజల ఆదాయాలు పెరగడం వంటి కారణాల వల్ల హోటళ్లు, రిసార్ట్‌లు, కన్వెన్షన్ సెంటర్లు, రెస్టారెంట్లు, టూరిజం ప్రాజెక్టులలో పెట్టుబడులు గణనీయంగా పెరిగాయన్నారు. హాస్పిటాలిటీ మౌలిక సదుపాయాలు, పర్యాటక రంగ అభివృద్ధిలో పెట్టుబడులు నిరంతరం పెరుగుతుండటంతో వృత్తిపరంగా శిక్షణ పొందిన గ్రాడ్యుయేట్లకు రాబోయే సంవత్సరాల్లో అధిక డిమాండ్,




ఆకర్షణీయమైన జీతాలు, ప్రపంచవ్యాప్త కెరీర్ అవకాశాలు కలవన్నారు. గ్లోబల్ కెరీర్ డెస్టినేషన్‌గా మారుతున్న క్యులినరీ (పాకశాస్త్ర) రంగం, ఫుడ్ అండ్ బెవరేజ్ (ఆహార, పానీయాలు) రంగం ప్రపంచవ్యాప్తంగా ప్రభావవంతమైన పరిశ్రమలలో ఒకటిగా రూపాంతరం చెందిందన్నారు. మారుతున్న వినియోగదారుల జీవనశైలి, క్యులినరీ ఆవిష్కరణలు, అంతర్జాతీయ వంటకాలు, ఫుడ్ ఆంట్రప్రెన్యూర్‌షిప్ (ఆహార రంగంలో స్వంత వ్యాపారాలు), క్యులినరీ టూరిజం, క్లౌడ్ కిచెన్లు, స్పెషాలిటీ రెస్టారెంట్లు, లగ్జరీ డైనింగ్ కాన్సెప్ట్‌లు ఈ పరిశ్రమను ఒక శక్తివంతమైన గ్లోబల్ మార్కెట్‌ప్లేస్‌గా మార్చాయన్నారు. వివిధ ఖండాల్లో నైపుణ్యం కలిగిన చెఫ్‌లు, క్యులినరీ నిపుణులకు డిమాండ్ పెరుగుతూ ఉందన్నారు. వాటిలో కొన్ని.. ప్రొఫెషనల్ చెఫ్ కెరీర్స్, అంతర్జాతీయ క్రూయిజ్ లైన్స్, ఎయిర్‌లైన్స్, ఇన్–ఫ్లైట్ కేటరింగ్, లగ్జరీ హోటళ్లు, రిసార్ట్‌లు, ఫైన్ డైనింగ్ రెస్టారెంట్లు, బేకరీ అండ్ పేస్ట్రీ ఆర్ట్స్, ఫుడ్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, క్యులినరీ కన్సల్టెన్సీ, ఫుడ్ స్టైలింగ్ అండ్ మీడియా హాస్పిటాలిటీ ఎడ్యుకేషన్, ఫుడ్ ఆంట్రప్రెన్యూర్‌షిప్, కేటరింగ్ అండ్ ఈవెంట్స్ మేనేజ్‌మెంట్ అత్యధిక డిమాండ్ ఉన్న రంగాలన్నారు. అరబ్ దేశాలు, యూరప్, నార్త్ అమెరికా, ఆస్ట్రేలియా, సౌత్ ఈస్ట్ ఏషియాతో పాటు అభివృద్ధి చెందుతున్న సరికొత్త హాస్పిటాలిటీ మార్కెట్లలో అపారమైన అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ రంగంపై మక్కువ ఉన్న వారికి ఇది ఒక సువర్ణావకాశమని చెప్పారు. అవగాహనా లోపాన్ని అధిగమించడం హాస్పిటాలిటీ, క్యులినరీ కెరీర్‌లలో అపారమైన వృద్ధి, అవకాశాలు ఉన్నప్పటికి తెలుగు రాష్ట్రాల్లోని నాణ్యమైన హాస్పిటాలిటీ కోర్సులలో విద్యార్థుల ఆశించిన స్థాయిలో చేరడం లేదన్నారు. కెరీర్ అవకాశాలపై విద్యార్థులు, తల్లిదండ్రులలో సరైన అవగాహన లేకపోవడమే ఇందుకు కారణమన్నారు.

మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9959154371 / 9963980259

## హైదరాబాద్ అర్బన్ రీజియన్‌కు నూతన అవుట్‌డోర్ అడ్వర్టైజింగ్ పాలసీ (జి.ఓ. నెం. 173)ను

# స్వాగతించిన తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్

**హైదరాబాద్, జూన్ 24 (వన్‌నేషన్):** నూతన అవుట్‌డోర్ అడ్వర్టైజింగ్ పాలసీపై తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ (TOMO) అధ్యక్షుడు సయ్యద్ ఇఫ్తేఖార్ మెహ్దీ మాట్లాడుతూ, "హైదరాబాద్ అర్బన్ రీజియన్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం జి.ఓ. నెం. 173 ద్వారా ప్రవేశపెట్టిన నూతన అవుట్‌డోర్ అడ్వర్టైజింగ్ పాలసీని టామీ హర్షాతిరేకంతో స్వాగతి స్తోంది. ఈ పాలసీ అవుట్‌డోర్ ప్రకటనల రంగంలో పారదర్శకత, భద్రత, బాధ్యతాయుత నిర్వహణ మరియు క్రమబద్ధమైన నియంత్రణకు ఒక కీలక ముందడుగు" అని పేర్కొన్నారు. TOMO ప్రధాన కార్యదర్శి కె. రమేష్ మాట్లాడుతూ, "పట్టణ ప్రకటనల రంగాన్ని క్రమబద్ధీ కరిస్తూ ఆర్థికాభివృద్ధికి తోడ్పడటంతో పాటు ప్రజల భద్రత, నగర సౌందర్యాన్ని పరిరక్షించే దిశగా కృషి చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి గారికి మా సంఘం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది. అలాగే ఈ సమగ్ర మార్గదర్శకాలను రూపొందించి అమలు చేయడంలో కృషి చేసిన GHMC, సైబరాబాద్ మరియు మల్కాజ్‌గిరి సంబంధిత అధికారుల సేవలను కూడా అభినందిస్తున్నాము" అని తెలిపారు.



### నూతన పాలసీలోని ముఖ్యాంశాలు:

వాణిజ్య భవనాలపై (గరిష్ఠంగా G+4 అంతస్తులు) మాత్రమే రూఫ్‌టాప్ ప్రకటనలకు అనుమతి. నివాస, వారసత్వ, మతపరమైన, విద్యాసంస్థలు మరియు ఆసుపత్రి భవనాలపై ప్రకటనలకు నిషేధం. ప్రకటన విస్తీర్ణం గరిష్ఠంగా 1,000 చదరపు అడుగులకు పరిమితం. అడ్వర్టైజ్‌మెంట్ రెగ్యులేటరీ కమిటీ (ARC) అనుమతి తప్పనిసరి; అనుమతుల గడువు గరిష్ఠంగా ఐదేళ్లు. ప్రైవేట్ మరియు వాణిజ్య ప్రాంగణాల్లో యూనిపోల్స్ ఏర్పాటుకు అనుమతి. ప్రధాన కూడళ్లకు 100 అడుగుల దూరంలో, ఫ్లైఓవర్లు మరియు ర్యాంపులకు 50 అడుగుల పరిధిలో ప్రకటన బోర్డులకు నిషేధం. రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకుని ఫ్లైఓవర్లు, ట్రాఫిక్ సిగ్నల్ ప్రాంతాల సమీపంలో డిజిటల్ ప్రకటన బోర్డులకు అనుమతి లేదు. అనుమతి పొందిన ప్రతి నిర్మాణంపై QR కోడ్, అనుమతి వివరాలు మరియు జియో-ట్యాగింగ్ తప్పనిసరి. అనధికారిక, అక్రమ ప్రకటన నిర్మాణాలపై ముందస్తు నోటీసు లేకుండానే తొలగింపు సహా కఠిన చర్యలు. TOMO ప్రతినిధులు మాట్లాడుతూ, ఈ నూతన పాలసీ అవుట్‌డోర్ అడ్వర్టైజింగ్ రంగానికి స్పష్టమైన మార్గదర్శకాలను అందించడమే కాకుండా ప్రజా భద్రత, నగర సౌందర్యం మరియు బాధ్యతాయుత ప్రకటన విధానాలను మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.

"పారదర్శకమైన నియంత్రణ వ్యవస్థ అమలులోకి రావడం వల్ల చట్టబద్ధమైన పెట్టుబడులు పెరగడమే కాకుండా భద్రతా ప్రమాణాలు మరియు పౌర నియమావళి పాటింపును కూడా నిర్ధారిస్తుంది. తెలంగాణ అవుట్‌డోర్ మీడియా రంగ చరిత్రలో ఇది ఒక మైలురాయి" అని సంఘం పేర్కొంది. TOMO సంయుక్త కార్యదర్శి ఎస్. మధు మాట్లాడుతూ, "ఈ మార్గదర్శకాల అమలు ద్వారా హైదరాబాద్ అర్బన్ రీజియన్‌లో ఆధునిక, క్రమబద్ధమైన మరియు స్థిరమైన అవుట్‌డోర్ ప్రకటనల వాతావరణం ఏర్పడి, నగర అభివృద్ధికి మరింత తోడ్పడుతుందని టామీ విశ్వసిస్తోంది. నూతన పాలసీ సమర్థవంతమైన అమలు మరియు పాటింపునకు తెలంగాణ ప్రభుత్వం, స్థానిక సంస్థలతో కలిసి పనిచేయడానికి మా సంఘం కట్టుబడి ఉంది" అని తెలిపారు.

TOMO గురించి తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ (టామీ) తెలంగాణ రాష్ట్రంలోని అవుట్‌డోర్ ప్రకటనలు మరియు మీడియా మౌలిక సదుపాయాల రంగానికి చెందిన భాగస్వామ్య సంస్థల ప్రతినిధి సంఘం. ఈ సంఘం ప్రభుత్వ సంస్థలు మరియు పరిశ్రమ ప్రతినిధులతో కలిసి అవుట్‌డోర్ ప్రకటనల రంగాన్ని నైతికంగా, సురక్షితంగా మరియు స్థిరమైన విధంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తుంది. మరింత సమాచారం కోసం సంప్రదించండి: కళ్యాణ్ చక్రవర్తి -- 93813 40098సి హెచ్. గోపీనాథ్ -- 99596 98568.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

**-చెక్కుల పంపిణీ -**

**ఎమ్మెల్యే బీవీ**



**ఎమ్మిగనూరు, జూన్ 24 (వన్‌నేషన్):** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఒక వరం అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మిగనూరు ఆర్ అ బి అతిథి గృహంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణం, ఎమ్మిగనూరు మండలం, నందవరం మరియు గోనెగండ్ల మండలాలకు చెందిన 88 మంది లబ్ధిదారులకు రూ. 61,23,755 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అందజేశారు. అలాగే గత రెండు సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, వైద్య రీయింబర్స్‌మెంట్, ఆర్థిక సహాయం కింద ఎమ్మిగనూరు నియోజకవర్గానికి చెందిన మొత్తం 348 మంది లబ్ధిదారులకు రూ. 2.82 కోట్ల మేర సహాయం అందించబడిందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆపద్బాంధవుడిగా నిలుస్తోందని, అత్యవసర వైద్య చికిత్సలు, ప్రమాదాలు మరియు ఇతర క్లిష్ట పరిస్థితుల్లో కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పిస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందులతో చికిత్సకు నోచుకోలేని అనేక మంది ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా కొత్త జీవితం లభిస్తోందని పేర్కొన్నారు. పేదల సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తూ, అవసరమైన ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.

# లింగాల రాహుల్ గౌడ్ జన్మదిన వేడుకలు



**ఎల్బీనగర్, జూన్ 24 (వన్‌నేషన్):** కొత్తపేట డివిజన్ లో (బిఆర్ఎస్) కార్యాలయం ఆవరణలో లింగాల రాహుల్ గౌడ్ బి ఆర్ ఎస్ కొత్తపేట డివిజన్ అధ్యక్షులు, జన్మదిన వేడుకలు తన అభిమానులు కాలనీ ప్రజల మధ్యలో అట్టహాసంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా అభిమానులు గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాహుల్ గౌడ్ మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున నా జన్మదినం సందర్భంగా విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేసి నాకు సత్కారాలు అందించిన మీ అందరికీ హృదయపూర్వక నమస్సుమాంజలు తెలియజేస్తున్నాను. జన్మదిన వేడుకలలో పాల్గొన్న ప్రజలు నాయకులు మాట్లాడుతూ రాహుల్ గౌడ్ మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నాము ఈ సందర్భంగా తెలియజేశారు. ఇక్కడికి విచ్చేసిన అభిమానులకు నాయకులకు అందరికీ భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, బొగ్గారపు దయానంద గుప్త ఎమ్మెల్సీ, చైతన్యపురి డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, కొత్త మహేష్ యాదవ్, లింగాల నిఖిల్ గౌడ్, లింగాల కిషోర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపేట, రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ స్మారక కవితా పురస్కారం-2026" డా పెరుక రాజును ఎంపిక



**హైదరాబాద్, జూన్ 24 (వన్‌నేషన్):** ఎన్టీఆర్ స్మారక కవితా పురస్కారం-2026" డా పెరుక రాజును ఎంపిక చేస్తున్నట్లు విశ్వ సాహితీ కళావేదిక అధ్యక్షురాలు కె. రమావతి మరియు కార్యవర్గ సభ్యులు తెలిపారు. డా. పెరుక రాజు కవిగా బహుభాషా వేత్తగా దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా విదేశాలలోనూ సాహిత్యాభిమానులను సంపాదించుకున్నారు. ప్రస్తుతం దేశ రక్షణ శాఖ ఆర్మీ విభాగంలో జూనియర్ అధికారిగా విధులు నిర్వహిస్తూ, ఉద్యోగ బాధ్యతలతో పాటు సాహిత్య సేవలను నిరంతరం కొనసాగిస్తున్నారు. అలాగే "మై గిఫ్ట్ యువ సంస్థ" రూపశిల్పిగా సామాజిక సేవా కార్యక్రమాలలోనూ చురుకుగా పాల్గొంటూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్న పలు సంస్థల ప్రత్యేక సాహిత్య--సాంస్కృతిక కార్యక్రమంలో డా. పెరుక రాజును శాలువా, సన్మాన పత్రం, జ్ఞాపిక, ఎన్టీఆర్ స్మారక కవితా పురస్కారం తో పాటు నగదు బహుమతిని అందజేయనున్నట్లు వెల్లడించారు. డా. పెరుక రాజుకు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం పొందుతున్న సందర్భంగా సాహితీవేత్తలు, కవులు, కళాకారులు, సామాజికవేత్తలు, సాహిత్యాభిమానులు, మిలిటరీ మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.

# విద్యుత్ బస్సులు ఆర్టీసీ సంస్థ నడపాలి



**ఎమ్మిగనూరు, జూన్ 24 (వన్‌నేషన్):** విద్యుత్ బస్సులో ఆర్టీసీ సంస్థ నడపాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాముడు సిఐటియు మండల సహాయ కార్యదర్శి ఏ సురేష్ డిమాండ్ చేశారు మంగళవారం ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులు జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ బస్సులు ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపో ముందు జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది ఈ ధర్నాలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాముడు సిఐటియు మండల సహాయ కార్యదర్శి ఏ సురేష్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏపీఎస్ఆర్టీసీలో ప్రైవేటు బస్సులను ప్రైవేటు వారకు అప్పగించి నడపడం సరైనది కాదన్నారు రాష్ట్ర ప్రభుత్వమే ఆర్టీసీ సంస్థ ద్వారా విద్యుత్ బస్సులను నడపాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు ప్రస్తుతము ఆర్టీసీలో ఖాళీగా ఉన్న పదివేల పోస్టులను భర్తీ చేయాలని అలాగే ఉద్యోగులకు రావలసిన ఇవ్వాలని శ్రీ శక్తి పథకం నడుస్తున్న బస్సులను మరియు మహిళలకు తగ్గట్టు 4000 బస్సులను కొత్తగా తెప్పించాలని గ్యారేజీలో వర్క్ షాప్ లో కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ఆర్టీసీ డిపో ముందు జరిగిన ధర్నాలు సిఐటియు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వైసీపీకి షాక్.. టీ డీపీలోకి జంప్..!



**ఎమ్మిగనూరు జూన్ 24 MD యూసుఫ్ (వన్ నేషన్):** నియోజకవర్గం గోనెగండ్ల మండలం ఎర్రబాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు టీడీపీలోకి చేరారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి గారి సమక్షంలో వైసీపీకి చెందిన పెద్ద కౌలుట్లయ్య, చిన్న కౌలుట్లయ్య, పెద్ద కేశన్న, చిన్న కేశన్న కుటుంబాలకు చెందిన 50 మంది టీడీపీ కండువా కప్పుకున్నారు. కూటమి పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారు పార్టీ బలోపేతంకు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు వారిని సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారికి భారీ గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, గ్రామ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**

# టాక్సీ డ్రైవర్ల సమస్యలు తీర్చాలి...




**- తెలంగాణ టాక్స్ డ్రైవర్ల అధ్యక్షుడు శివప్రసాద్**
**- ఘనంగా తెలంగాణ టాక్సీ డ్రైవర్స్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవ వేడుకలు**

**శంషాబాద్ జూన్ 24 (వన్ నేషన్):** తెలంగాణ టాక్సీ డైవర్ల సమస్యలు తీర్చాలని ఆ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివప్రసాద్ తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ టాక్సీ మరియు ఓనర్స్ అసోసియేషన్ (టీజీటీడీఏ) మొదటి వార్షికోత్సవ వేడుకలు శంషాబాద్లోని ఓ గార్డెన్ లో మంగళవారం జరిగాయి. ఈ సమావేశానికి దేశంలోని దక్షణాదిరాష్ట్రాలకు చెందిన టాక్సీడైవర్ మరియు ఓనర్ల అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన టాక్సీ డైవర్లను అసోసియేషన్ సభ్యులు తలపాగ, పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీజీటీడీఏ తెలంగాణ అధ్యక్షుడు శివప్రసాద్ మాట్లాడుతూ టాక్సీ డైవర్ల మధ్య వైట్ నెంబర్ ప్లేట్ల పంచాయతీ ఎక్కువగా ఉందన్నారు. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రలకు చెందిన టాక్సీ డ్రైవర తెలంగాణ రాష్ట్రంలో టాక్స్ కట్టకుండా వ్యాపారం చేసుకుంటూ తెలంగాణ రాష్ట్రానికి ఎంతో నష్టం కలిగిస్తున్నారన్నారు. అందుకే దక్షణాదికి చెందిన ఆరు రాష్ట్రాల డ్రైవర్ల అసోసియేషన్లతో సమావేశం నిర్వహిస్తున్నావరు. సమస్యను పరిష్కరించేదిశగా చర్చలు జరుపుతున్నట్టు తెలిపారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి తెలంగాణకు వస్తున్న వాహనాలకు స్టిక్కర్ చేసి పంపిస్తున్నారన్నారు. తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ వెళ్తే రూ.3.500 టాక్స్ వేస్తున్నారని వాపోయారు. ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఇతరరాష్ట్రాలకు వెళ్తే ఒక న్యాయం అదే తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్తే ఒక న్యాయమా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం టాక్సీ డ్రైవర్లకు ఉచితంగా ఇన్సూరెన్సు చేయించాలని, డ్రైవర్ల కుటుంబాల పిల్లలకు స్కూల్ సౌకర్యం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఇబ్రహీంపట్నం ప్రాంతానికి చెందిన ట్రాన్స్ జెండర్ గత మూడు సంవ్సరాల నుంచి దక్షణాది రాష్ట్రాల్లో టాక్సీ నడుపుతూ జీవనం సాగిస్తుందని కొనియాడుతూ ఆమెను సన్మాణించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నరసింహా చారీ, ఉపాధ్యక్షులు నాగుల రమేష్, మహేశ్, కిరణ్, పాలమాకుల విజయ్, రణధీర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన జలంధర్ రెడ్డి

**మర్యాదపూర్వకంగా కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు!**





**మేడిపల్లి /జూన్ 24 /వన్ నేషన్ :** మేడిపల్లి పోలీస్ స్టేషన్ కి నూతనంగా పదవి బాధ్యత లు చేపట్టిన సిఐ జలంధర్ రెడ్డి నీ బుధవారం నాడు (టి యు డబ్ల్యూ జే హెచ్ 143) మేడిపల్లి ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో సిఐ ని కలిసి ఘనంగా శాలు వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ సన్మాన కార్యక్రమంలో జర్నలి స్టులు జిఎం కిషోర్,గోడిశాల సోమయ్య, కొండపర్తి నాగ భూషణాచారి, రాజపేట నవీన్ చారి, సొల్లేటి రఘు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీఐని ఘనంగా సన్మానించిన పాలకుర్తి శేషగిరి రావు

**మేడిపల్లి /జూన్ 24 /వన్ నేషన్ :** మేడిపల్లి మండలం నూతన ఎస్ హెచ్ ఓ గా పదవి బాధ్యతలు చేపట్టిన జె లంధర్ రెడ్డి ని బీజేపీ నేత పాలకుర్తి శేషగిరిరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మా నించి శుభాకాంక్షలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శేషగిరి రావు, బొంత శ్రీకాంత్, వరికుప్పల వెంకటేష్, కోటి, వెంకట్ రాజు , రాజారాం



# గద్వాల వీవర్స్ సొసైటీ సారీ హౌస్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన యాంకర్ సుమ

**జూబ్లీహిల్స్, జూన్ 24 (వన్ నేషన్):** జూబ్లీహిల్స్ రోడ్ నెం.59లో నూతనంగా ఏర్పాటు చేసిన గద్వాల వీవర్స్ సొసైటీ సారీ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ యాంకర్ సుమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గద్వాల చేనేత కళాకారుల ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పే విధంగా ఈ సారీ హౌస్ ఏర్పాటు కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా వేలాది మంది నేత కార్మిక కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. సంప్రదాయ గద్వాల చీరలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలని, ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి నేతన్నలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. అనంతరం సారీ హౌస్ను ప్రారంభించి, ప్రదర్శనలో ఉంచిన వివిధ రకాల గద్వాల చీరలను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు, చేనేత కార్మికులు, ప్రముఖులు, అభిమానులు పాల్గొన్నారు.ం





# చంద్రబాబు నాయుడు గారు ఆర్డీఎస్ కుడికాలువ నిర్మాణం హామీ ఏమైనట్టు

**ఎమ్మిగనూరు జూన్ 24 MD యూసుఫ్ (వన్ నేషన్) :** 2023 లో యువగలం పాదయాత్రలో పశ్చిమ ప్రాంతం నిత్య వలసలు,కరువును చూసి చలించి పోయిన లోకేష్ గారు ఆర్డీఎస్ ఉసెత్తరేంటి. 35 ప్రాజెక్టుల ప్రాధాన్యత క్యాలెండర్ లో ఆర్డీఎస్ పేరు లేకపోవడం దుర్మార్గం. ఈ నెల 25న మంత్రాలయానికి ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా పశ్చిమ ప్రాంతాల ప్రజలను మరోసారి మోసం చేయకుండా ఆర్డీఎస్ కుడికాలువ నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని CPI పట్టణ సమితి ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్లో రాస్తారోకో:CPI.




# తెలంగాణ ఉద్యమ నేత దివంగత గొట్టిముక్కల పద్మారావు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

**కూకట్పల్లి ప్రతినిధి, జూన్ 24 (వన్ నేషన్):** తెలంగాణ ఉద్యమ నేత ప్రముఖ సినీ నిర్మాత బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దివంగత గోట్టిముక్కల పద్మారావు ఇటీవల అకాల మరణం చెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ కూకట్పల్లిలోని పద్మారావు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా పద్మారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. గొట్టిముక్కల పద్మారావు అకాల మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసి పద్మారావు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పద్మారావు కూకట్పల్లి ప్రాంతంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. స్వరాష్ట్ర సాధనలో పద్మారావు నిస్వార్ధ పోరాటం ఉద్యమకారులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కూకట్పల్లి ప్రాంతంలో మంచి గుర్తింపు పొందిన గొట్టిముక్కుల పద్మారావు నివాళికి గుర్తుగా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి నిర్మాత అచ్చిరెడ్డి, గొట్టిముక్కల పాండురంగారావు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, ఆస్కానీ మారుతి సాగర్, గొట్టిముక్కల తేజరావు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# బాలాపూర్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ శీతలా బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవము

**బాలాపూర్, జూన్ 24 (వన్ నేషన్):** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ గ్రామంలో ఈనెల 25వ తేదీ నుండి జరగబోయే బొడ్రాయి నాభిశిలా ప్రతిష్టలో భాగంగా గ్రామ ప్రజల పెద్దలు ఆధ్వర్యంలో బొడ్రాయి సమీపంలో విలేకరుల సమావేశంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ బాలాపూర్ గ్రామంలో బొడ్రాయి పండగను గ్రామంలోని అందరి సహాయ సహకారాలతో ఈ పండుగను జరుపుకోవడం మాకెంతో సంతోషమని అలాగే ఇప్పుడు బొడ్రాయి పున ప్రతిష్ట చేయడం మా అందరి అదృష్టంగా భావిస్తూ రేపటినుండి ఆదివారం వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.



# దూదేకుల సేవా సంఘం ఆధ్వర్యంలో రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమం

**హైదరాబాద్, జూన్ 24 (వన్నేషన్):** రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగిన దూదేకుల సేవా సంఘం ఆధ్వర్యంలో పుట్లూరు రోడ్ టిటిడి కళ్యాణ మండపం వద్ద దూదేకుల సేవా సంఘం భవనం నందు సన్మాన కార్యక్రమం రాజకులయప్ప మార్క్ యార్డ్ చెక్ పోస్ట్ గారికి ఘనంగా జరిగినది. ప్రెసిడెంట్ దూదేకుల కొదే కంటి హుస్సేన్ పీరా, సెక్రెటరీ ఎ హుస్సేన్ పీరా, ట్రెజరర్ గూడూరు మహబూబ్. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గౌరవ సలహాదారులు ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు బంధుమిత్రులు అందరూ పాల్గొన్నారు.

